ఈనాడు
epaper.eenadu.net

# ఆర్జీయూకేటీ విజన్ 2025

- విద్యార్థులతో పారిశ్రామిక పర్యటనలు
- ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం

ఈటీవీ - ఆదిలాబాద్

ప్రపంచం కుగ్రామమైన తరువాత శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి మరింత ప్రాధాన్యం పెరిగింది. నేటి ఆవిష్కరణ రేపు పాతదైపోతుంది. అందుకు రోజురోజుకు కొత్త పద్ధతులను అన్వేషించాల్సి వస్తోంది. చదువులతల్లి కొలువైన బాసర క్షేత్రంలోని ఆర్జీయూకేటీది ప్రముఖ పాత్రనే. అందుకను గుణంగా చేస్తున్న ప్రణాళిక ఏమిటి? విద్యార్థులు - అధ్యాపకుల భాగస్వామ్యం ఏమిటి అనే అంశాలపై విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెంకటరమణతో 'ఈనాడు-ఈటీవీ' ప్రత్యేక ముఖాముఖి.

**ఈ :** బాసర కేంద్రంగా 2008లో ఏర్పడిన ఆర్జీయూకేటీలో సాంకేతిక పరంగా ఒక్క కొత్త ఆవిష్కరణ కూడా జరిగినట్లు చూపించలేదు. మీ హయాంలో కొత్త ఆవిష్కరణలకు ప్రాణం పోయాలనే ఆలోచన ఉందా? మీ ప్రణాళిక ఏమిటి?

**వీసీ :** చాలా ఆవిష్కరణలు జరిగినా బయటి ప్రపంచానికి చెప్పలేకపోయాం. ఈ మధ్యకాలం హైదరాబాద్ జెఎన్‌టీయూలో ఎగ్జిబిష




న్‌లో ఆర్జీయూకేటీ తరఫున 'స్మోక్ డిటెక్టివ్ అలారం, నిద్రవస్తుంటే వాహనం నడపవద్దనే అలారం" స్టాళ్లు ఏర్పాటు చేశాం. ఇవి మా గ్రామీణ ప్రాంత విద్యార్థులు తయారు చేసిన కొత్త ఆవిష్కరణలే. కానీ బయటకు తెలియదు. ఇక మీదట అలా జరగకుండా నలుగురు ఆచార్యులతో ఇన్నోవేటెడ్ ఆర్జీయూకేటీ అనే ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశాం. త్వరలో నిజామాబాద్ కేంద్రంగా ఐటీ టవర్లు వస్తున్నాయి. అక్కడ ప్రతి మూడు నెలలకోసారి పేటెంట్‌తో కూడిన నూతన ఆవిష్కరణల డిస్‌ప్లే ఏర్పాటు చేస్తాం. మరోపక్క విద్యార్థులందరినీ విభాగాల వారీగా పారిశ్రామిక పర్యటనలకు తీసుకెళ్లాలని లక్ష్యంగా నిర్ణయించాం.

**ఈ :** పీయూసీ - ఇంజినీరింగ్ విభాగాలను వేరు చేయాలనే ప్రయత్నం జరుగుతుందనే అభిప్రాయం వినిపిస్తోంది. అదే జరిగితే గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఏర్పడిన ఆర్జీయూకేటీ మూల సూత్రాన్ని వదిలేయడమే కాకుండా నూతన ఆవిష్కరణలకు దూరం చేయడం కాదంటారా?

**వీసీ :** నాకు తెలిసినంత వరకు అలాంటి ప్రయత్నం లేదు. విద్యా పరిణామాలను విస్తృతపర్చడంలో భాగంగా కోర్సును బలోపేతం చేయాలనే ప్రతిపాదన కొనసాగుతోంది. దీని ద్వారా విద్యార్థులకు బోధన మరింత సులువు అవతుందే తప్ప బరువుకాదు. పీయూసీ అనే పదం ఎప్పుడో నిజాంకాలంలో వినిపించేది. అందుకని 2+4 అనాలా? లేక 6 ఏళ్ల ఇంజినీరింగ్ విద్య అనాలా? అనేది ఇంకా నిర్ణయం జరగలేదు.

**ఈ :** ఆర్జీయూకేటీలో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు మీకు తెలియనిది కాదు. ఉన్న సమస్యలను అధిగమించి కొత్త ఒరవడిని సృష్టించడానికి మీకంటూ ఉన్న విజన్ ఏమిటి?

**వీసీ :** విజన్-2025తో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. మూస పద్ధతిలో విద్యాబోధన కాకుండా మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల మేధస్సును మరింత పదును పెట్టాలని నిర్ణయించాం. ఇందులో మూడు ప్రధాన అంశాలు. 1) తరగతి గదిలో బోధన 2) బాహ్యప్రపంచంలో మార్పులు, 3) ప్రభుత్వంతో సత్సంబంధాలతో ఆర్జీయూకేటీలో చేరే విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడమనేది మా ప్రణాళిక.



**ఈ :** రాష్ట్రమంత్రి కేటీఆర్ ఆర్జీయూకేటీ సందర్శనలో టీహబ్ ఏర్పాటు చేస్తామన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలతో ఎంవోయూ చేసుకుంటామన్నారు. వాటి వల్ల ఫలితమేంటి? ఇప్పటిదాకా ఎంవోయూ జరిగిన విశ్వవిద్యాలయాలు ఎన్ని?

**వీసీ :** ప్రథమంగా జాతీయ విశ్వవిద్యాలయాలకు ప్రాధాన్యమిస్తున్నాం. ఐఐటీ హైదరాబాద్, ఐఐఐటీ హైదరాబాద్, తెలంగాణ అటవీ పరిరక్షణ, పరిశోధనా సంస్థ, ఎన్ఐటీ వరంగల్ సహా 16 విశ్వవిద్యాలయాలు టీహబ్‌తో ఒప్పంద ప్రక్రియ పూర్తయింది. వీటి వల్ల ప్రపంచస్థాయిలో ఆర్జీయూకేటీకి గుర్తింపు వస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులకు పరస్పరం నూతన పద్ధతుల్లో విద్యార్జన, విద్యా బోధనలు ఏమిటనేదానిపై అవగాహన పెరుగుతుంది. విశ్వవిద్యాలయం స్వతహాగా కొత్తదారులను అన్వేషించడానికి అవకాశం ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో సంయుక్త భాగస్వామ్యంతో ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుంది. విద్యార్థులు, అధ్యాపకుల ఇంటర్న్‌షిప్ ద్వారా ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత లభిస్తుంది.

Date : 18/01/2023 EditionName : TELANGANA( NIRMAL ) PageNo : 02